క్లుప్తంగా

పోలీస్‌స్టేషన్ తనిఖీ



మేడిపెల్లి: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను మెట్‌పెల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఈ మేరకు ఆయన రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సీఐ రాజశేఖర్ రాజు, ఎస్సై సుధీర్‌రావు, కోరుట్ల ఎస్సైలు సతీశ్, శ్యామ్‌రాజ్ ఉన్నారు.

2023లో రాష్ట్రంలో నియంతృత్వ పాలన అంతం

జగిత్యాలటౌన్: కొత్త సంవత్సరంలో రాష్ట్రంలోని నియంతృత్వ ప్రభుత్వం పోయి తెలంగాణ ఆకాంక్షలు, ఆశలు నెరవేర్చే ప్రభుత్వం రానుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆర్మీ రిక్రూట్‌మెంట్ కంటే కఠినమైన నిబంధనలు అమలులోకి తీసుకొచ్చి నిర్వహిస్తున్న పోలీసు రిక్రూట్‌మెంట్ విధానం అభ్యర్థుల్లో నైరాశ్యం కలిగిస్తోందని, ఇలాంటి నిబంధనలను వెనక్కు తీసుకుని పాత విధానంలోనే పోలీసు రిక్రూట్‌మెంట్ నిర్వహించాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, నాయకులు గిరి నాగభూషణం, బండ శంకర్, కల్లెపెల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, జున్ను రాజేందర్, చందా రాధాకిషన్, గుండ మధు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

కఠినంగా శిక్షించాలి

మత విద్వేశాలకు భంగం కలిగించడం నేరమని, దేవుడిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు. అయ్యప్ప దీక్షపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ జిల్లా కేంద్రంలో శనివారం దీక్షచేసిన అయ్యప్ప దీక్షాస్వాములకు ఎమ్మెల్సీ సంఘీభావం తెలిపారు.

వైద్యుల పనితీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి

- ముగ్గురు వైద్యులకు మెమోలు జారీ

సాక్షి ఎఫెక్ట్..

రాయికల్: రాయికల్ వైద్య విధాన పరిషత్‌లో పనిచేస్తున్న వైద్యులు సమయపాలన పాటించకపోవడంపై ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యవిధాన పరిషత్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. 'సాక్షి'లో డిసెంబర్ 29న 'ఇలా వచ్చి.. అలా వెళ్తున్నారు' అని ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైద్యవిధాన పరిషత్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసుదేవరెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ సుదక్షిణదేవి, సమయపాలన పాటించని వైద్యులు రమేశ్, వాణి, ప్రతిమలకు మెమోలు జారీ చేసినట్లు సూపరింటెండెంట్ రవికుమార్ తెలిపారు. అయితే శనివారం ఎమ్మెల్యే మధ్యాహ్నం 12.30కు ఆస్పత్రికి రాగా కేవలం డాక్టర్లు వాణి, ప్రవీణ్‌చంద్ర మాత్రమే ఉండడంతో ఈ ఆస్పత్రిలో విధులు ఎవరు నిర్వహిస్తున్నారని రిజిస్టర్ తెప్పించుకుని చూశారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా 12.30 గంటలకే ఎందుకు వెళ్లారని వైద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య విధాన పరిషత్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు.



వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

రాయికల్‌లో మౌలిక వసతులు కల్పిస్తాం

రాయికల్: పట్టణంలోని అన్నివార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తానని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. టీయూఎఫ్ఐడీసీ నిధుల ద్వారా రూ.6కోట్లతో మున్సిపల్ భవన నిర్మాణం, అన్ని వార్డుల్లో సీసీరోడ్లు, డ్రెయినేజీలు, ఇతర పనులకు టెండర్ నిర్వహించి పనులు పూర్తయ్యేలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. కమిషనర్ సంతోష్‌కుమార్, వైస్‌చైర్మన్ గండ్ర రమాదేవి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం..

మండలంలోని ఇటిక్యాలలో ఎమ్మెల్సీ ఎల్.రమణ మంజూరు చేసిన రూ.4లక్షలతో సీసీరోడ్డు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి, జెడ్పీటీసీ జాదవ్ అశ్విని, మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్, సర్పంచ్ లావణ్య, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి పాల్గొన్నారు. అనంతరం రాయికల్‌లో 12మందికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.

రోళ్లవాగుపై ఎంపీ విమర్శలు హాస్యాస్పదం

సారంగాపూర్: రోళ్లవాగు ప్రాజెక్టు గురించి నిజామాబాద్ ఎంపీ అరవింద్ విమర్శలు చేయడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం సాయంత్రం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జెడ్పీటీసీ మేడిపల్లి మనోహర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుర్రాల రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తోడేటి శేఖర్‌గౌడ్, వైస్‌ఎంపీపీ సొల్లు సురేందర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు జోగినపల్లి సుధాకర్‌రావు ఉన్నారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

సారంగాపూర్: పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంపీడీవో వెంకటేశం ఆదేశించారు. శనివారం మండలంలోని నాగునూర్, ఒడ్డెర కాలనీ, రంగపేట, పెంబట్ల, కోనాపూర్ గ్రామాల్లో మన ఊరు–మన బడి పనులను ఆయన పరిశీలించారు.









మైనార్టీల సంక్షేమానికి కృషి

మెట్‌పల్లి: మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని బీడీ కాలనీలో షాదీఖానా, గాజులపేటలోని మసీదులో చేపట్టిన అభివృద్ధి పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు సాగుతున్న తీరు గురించి మైనార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ తొందరగా పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలన్నారు.



మ్యాపును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాతతోపాటు కౌన్సిలర్లు కిషోర్, యామ రాజయ్య, మన్నేఖా, నాయకులు జావిద్, షేక్ మహమ్మద్, నవాబ్, అలీం, వసీం ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు భరోసా

మల్యాల: సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు భరోసా లభిస్తోందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.75వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మారంపల్లి నారాయణ, మరాటి గంగారెడ్డి పాల్గొన్నారు.

పేదలకు వరం

కొడిమ్యాల: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఎమ్మెల్యే రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని ఆరుగురు లబ్ధిదారులకు రూ.1.81లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందిన పేద రోగులకు సీఎంఆర్ఎఫ్ భరోసా కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులి వెంకటేశ్, నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, రత్నాకర్, మహేశ్, రాజ్‌కుమార్, రాకేశ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పోలీసుల బందోబస్తు



కోరుట్ల: పట్టణంలో కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు శనివారం రాత్రి పోలీసు బందోబస్తు నిర్వహించారు. పట్టణంలోని కార్గిల్ చౌరస్తా, గాంధీరోడ్, నంది చౌరస్తా, కల్లూర్ రోడ్, జవహర్‌రోడ్, కాల్వగడ్డ ఏరియాల్లో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

కోరుట్ల: పట్టణంలోని 16వ వార్డుకు చెందిన మాల యువజన సంఘం ఉపాధ్యక్షుడు మ్యాకల మహేశ్‌తోపాటు 50మంది యువకులు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, మున్సిపల్ వైస్‌చైర్మన్ గడ్డమీది పవన్, ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షుడు మోర్తాడ్ లక్ష్మణ్, పొట్ట సురేందర్, బృహదీశ్వర్, దిలీప్, శ్రీకాంత్, ఆనంద్ పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



జగిత్యాల: వేడుకల్లో పాల్గొన్న నరేందర్‌రెడ్డి



వెల్గటూర్: కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

జగిత్యాల: న్యూ ఇయర్ వేడుకను పురస్కరించుకుని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లాపూర్: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు.

వెల్గటూర్: మండల కేంద్రంలోని శ్రీచైతన్య మోడల్ స్కూల్‌లో కేక్ కట్ చేశారు.



మల్లాపూర్: మొగిలిపేట జెడ్పీ హైస్కూల్‌లో..

ఆలయానికి రూ.లక్ష విరాళం

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట గ్రామంలో రేణుకా ఎల్లమ్మ ఆలయంలో దేవత విగ్రహం కోసం రూ.లక్ష విరాళంగా అందించినట్లు మాజీ సర్పంచ్ దంపతులు గడ్డం లక్ష్మి–భూమరెడ్డి శనివారం తెలిపారు. ఈ మేరకు గీతకార్మిక సంఘం ప్రతినిధులకు రూ.లక్ష విరాళంగా ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.



విరాళం అందజేస్తున్న దాతలు



మున్సిపల్ కార్మికుల సేవలు మరువలేనివి

జగిత్యాల: కార్మికుల సేవలు మరువలేనివని మున్సిపల్ చైర్‌పర్సన్ బోగ శ్రావణి అన్నారు. ఈ మేరకు శనివారం ఉద్యోగ విరమణ పొందిన మున్సిపల్ కార్మికులు దుబ్బ పోచయ్య, గంగరాజు, ధర్మరాజును సన్మానించారు. కౌన్సిలర్ జీవన్, కమిషనర్ నరేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో చదవాలి

విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో చదవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బోగ శ్రావణి అన్నారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని ఎస్‌కేఎల్ఎన్ఆర్ బీఈడీ కళాశాల విద్యార్థులకు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను కళాశాల చైర్మన్ నర్సింహారెడ్డి ఉచితంగా ఇవ్వగా చైర్‌పర్సన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కళాశాల కరస్పాండెంట్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ హరిఓం ప్రసాద్, తిరుపతి, లక్ష్మి, సాహితి, నవీన, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

డ్రాఫ్ట్ నోటీసు సూచనలివ్వాలి

మున్సిపాలిటీ ముసాయిదా మాస్టర్ ప్లాన్ జీవో నంబరు 238 ప్రకారం 15.12.2022 ప్రకారం ఆమోదించబడిందని, దీనికి సంబంధించిన డ్రాఫ్ట్ నోటీసు మున్సిపాలిటీలో ప్రకటించామని టచైర్‌పర్సన్ బోగ శ్రావణి తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఆసక్తి గల వారు సలహాలు, సూచనలు, ఆక్షేపణలు, రాతపూర్వకంగా ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ 31.12.2022 నుంచి 28.02.2023 వరకు కార్యాలయ పనివేళల్లో ఇవ్వాలని సూచించారు. కమిషనర్ బోగ నరేశ్, డీఈ రాజేశ్వర్ ఉన్నారు.



కార్మికులను సన్మానిస్తున్న చైర్‌పర్సన్ శ్రావణి

ఉరేసుకుని వృద్ధుడి ఆత్మహత్య

ధర్మపురి: మండలంలోని కొస్నూర్‌పల్లెకు చెందిన పూదరి భీమయ్య (68) ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం భీమయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. జీవితంపై విరక్తి చెందిన భీమయ్య శుక్రవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి అల్లుడు సతీశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ..

మేడిపెల్లి: మండలంలోని పోరుమల్లకు చెందిన బీమరాజం (61) హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్సై సుధీర్‌రావు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం పోరుమల్లకి చెందిన బీమరాజం డిసెంబర్ 27న పొలం పనులకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా బైక్‌పై నుంచి కిందపడి గాయాలపాలయ్యాడు. హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. మృతుడి కొడుకు భూమన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

'బైరి నరేశ్‌ను కఠినంగా శిక్షించాలి'



జగిత్యాలటౌన్: దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాలటౌన్/మల్యాల/ధర్మపురి/కథలాపూర్/జగిత్యాలక్రైం/కొడిమ్యాల/గొల్లపల్లి/మల్లాపూర్: దేవుళ్లను కించపరిచేలా మాట్లాడిన బైరి నరేశ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ జిల్లావ్యాప్తంగా అయ్యప్ప దీక్షాపరులు, బీజేపీ నాయకులు, హిందూసేన, విశ్వహిందూ పరిషత్ నాయకులు శనివారం నిరసన తెలిపారు. బైరి నరేశ్‌ను వెంటనే అరెస్టు చేయాలంటూ బీజేపీ నాయకులు డిమాండ్ చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం నరేశ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

వృద్ధాశ్రమానికి విరాళం

జగిత్యాలజోన్: జిల్లా కేంద్రంలోని శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమానికి మానస హైస్కూల్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థులు తమ పాకెట్ మనీ కోసం దాచుకున్న రూ.6వేలు శనివారం అందజేశారు. చదవడం, రాయడం రాని అనాథ వృద్ధుడు చిట్యాల గంగారాజం 10భాషల్లో మాట్లాడి విద్యార్థులను ఆశ్చర్యచకితులను చేశాడు. ఆశ్రమ నిర్వాహకుడు సూరజ్ శివశంకర్, హెచ్ఎం రజితారావు పాల్గొన్నారు.